
# 6 కూరగాయల పొలం

QRickit
0124CH06



రూమీ మరియు షమీ పొలం నుండి కూరగాయలు కోయడంలో ఒకరికొకరు సహాయపడ్డారు. ఒక్కొక్కరు ఒక్కో బుట్ట తీసుకుని కూరగాయలు కోసారు. వారిద్దరూ ఎన్ని కూరగాయలు కోసారో చూద్దాం.

© NCERT not to be republished



రూమీ యొక్క బుట్టలో వున్నవి   షమీ యొక్క బుట్టలో వున్నవి   ఇద్దరివి కలిపి ఒక బుట్టలో వున్నవి


ఎ. 7 టమాటాలు మరియు 5 టమాటాలు మొత్తం 12 టమాటాలు అయ్యాయి.

7 + 5 = ________



బి. ఒక బుట్టలో 9 క్యారెట్లు మరియు మరొక బుట్టలో 4 క్యారెట్లు.

9 + 4 = ______



సి. ఒక బుట్టలో 8 ముల్లంగిలు, మరో బుట్టలో 8 ముల్లంగిలు.

8 + 8 = _____




## ప్రాజెక్టు పని


మీ ఇల్లు, పాఠశాల లేదా దగ్గరలోని స్థలంలో ఏదైనా కూరగాయల మొక్కను నాటండి. మీ అనుభవాలను మీ కుటుంబ సభ్యులతో పంచుకోండి. మొక్కను సంరక్షించండి. మీరు పెరుగుతున్న మొక్క యొక్క చిత్రాలను ఫోటో తీయండి లేదా గీయండి.

© NCERT not to be republished

## పూసలు మరియు మాల

### మనం ఆడుకుందాం






© NCERT not to be republished

**మీరు గిస్‌లాడిలో ఈ సంఖ్యలను ఎలా జోడించవచ్చో చూపండి.**


13 + 4 =





14 + 5 =



6 + 8 =



5 + 7 =



**దూకి మొత్తాన్ని కనుగొనండి.**

| | | | | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 |

8 + 5 = 13      5 + 3 = 8

13 + 3 = ___      ___ + ___ = 13

2 + 16 = ___      ___ + ___ = 10

4 + 12 = ___      ___ + ___ = 18

**మీ స్వంతంగా కలపండి.**

ఎ. సప్నా దగ్గర 12 రంగుల పెన్సిళ్లు  ఉన్నాయి. గౌరీ దగ్గర 6 రంగుల పెన్సిళ్లు  ఉన్నాయి. మొత్తం ఎన్ని పెన్సిళ్లు ఉన్నాయి?

సప్నా మొదట 12 మరియు ఆపై 6 లెక్కించారు. మొత్తం 18 వచ్చింది.

12 + 6 = 18




కూడిక ప్రక్రియ గురించి చర్చించండి. పిల్లలు 12ని లెక్కించి, ఆపై 4ని ఎలా కలుపుతారు? వారు అనుసరిస్తున్న వ్యూహాలను చర్చించండి.



గౌరి ఈ కింది విధంగా చేసింది

$$12 + 6$$
$$10 + \underbrace{2 + 6}$$
$$10 + 8 = 18$$




మీరు దీనికి భిన్నంగా చేయగలరా?ప్రయత్నించి, మీ గురువుతో చర్చించండి.

బి. అమన్ వద్ద 8 లడ్డూలు ఉన్నాయి. చరణ్‌జీత్ 6 లడ్డూలను తీసుకువచ్చాడు. మొత్తం ఎన్ని లడ్డూలు ఉన్నాయి? ☐



సి. షీనాకు 12 గాజులు ఉన్నాయి, ఆమె సోదరి నుండి ఆమెకు మరో 6 గాజులు వచ్చాయి. ఇప్పుడు ఆమె వద్ద మొత్తం ఎన్ని గాజులు ఉన్నాయి? ☐






## మనం చేద్దాం

మీరు విహారయాత్ర కోసం ఏమి తీసుకురావాలనుకుంటున్నారు? మీ స్నేహితుడితో చర్చించండి. కింద సూచించిన ఖాళీ స్థలంలో మీరు పిక్నిక్‌కి తీసుకెళ్లాలనుకుంటున్న వస్తువుల చిత్రాలను గీయండి. అలాగే మొత్తం వస్తువుల సంఖ్యను కూడా వ్రాయండి.

© NCERT not to be republished


## తీసివేత

మరి కొన్ని సంఖ్యలను తీసివేయండి.




15 – 9 = 6

ఎ.




16 – 4 = ☐

బి.




12 – 5 = ☐

సి.



14 – 7 = ☐

డి.



16 – 6 = ☐

ఇ.



15 – 5 = ☐

ఇ.

15 – 0 = ☐

జి.


17 – 9 = ☐

హెచ్.

13 – 3 = ☐

## ఎగరండి మరియు దూకండి

అంజలి, రేణు ఎగిరి గంతులు వేస్తూ ఆడుకుంటున్నారు.






## మనం చేద్దాం

ఆటస్థలంలో లేదా ఇంట్లో సంఖ్యల స్ట్రిప్‌ను తయారు చేయండి. మీరు ఒక ప్రదేశానికి చేరుకోవడానికి ఉన్న వివిధ మార్గాలను కనుగొనండి.

### కలపండి, తీసివేయండి మరియు సరిపోల్చండి

| | | |
|---|---|---|
| 8 + 7 | 12 | 15 – 3 |
| 9 + 9 | 15 | 18 – 1 |
| 10 + 2 | 14 | 17 – 2 |
| 16 + 1 | 17 | 18 – 0 |
| 11 + 3 | 18 | 16 – 2 |

ఇలాంటి ప్రశ్నలను మరిన్ని తయారు చేయండి. ఈ ప్రశ్నలకు పరిష్కారం కనుగొనడానికి పిల్లలను వారి స్వంత వ్యూహాలకు పదును పెట్టనివ్వండి.



© NCERT not to be republished

## సమస్యల కథలు

**మీ సమాధానాలను గడుల్లో రాయండి.**

ఎ. ఒక కుమ్మరి దగ్గర 9 దీపాలు ఉన్నాయి. అతను 5 దీపాలు అమ్మాడు. ఆ తర్వాత మరో 7 దీపాలు తయారుచేశాడు. అతని వద్ద ఇప్పుడు ఎన్ని దీపాలు ఉన్నాయి?



బి. మొదటి స్టాప్‌లో 6 మంది పిల్లలు బస్సులో కూర్చున్నారు. రెండో స్టాప్‌లో మరో 8 మంది పిల్లలు బస్సు ఎక్కారు. మూడో బస్టాప్‌లో ఏడుగురు పిల్లలు దిగారు. మూడో స్టాప్ లో బస్సులో ఎంత మంది పిల్లలు ఉన్నారు?




© NCERT not to be republished

సి. ఒక బస్సులో 18 సీట్లు ఉన్నాయి. అందులో అప్పటికే 9 మంది పిల్లలు కూర్చుంటే ఇంకా ఎంత మంది పిల్లలు బస్సులో కూర్చోగలరు?

డి. కుల్జీత్ పెట్టెలో 14 చాక్లెట్లు ఉన్నాయి. ఆమె తన స్నేహితులకు కొన్ని చాక్లెట్లను ఇవ్వగా ఆమె వద్ద 6 చాక్లెట్లు మిగిలాయి. ఆమె తన స్నేహితులకు ఎన్ని చాక్లెట్లు ఇచ్చింది?

ఇ. రామన్ వద్ద 12 అరటిపండ్లు ఉన్నాయి. వాటిలో అతను కొన్ని తినగా 5 అరటిపళ్లు మిగిలాయి. అంటే అతను ఎన్ని అరటిపండ్లు తిన్నాడు?